# శ్రీ ఆంజనేయ దండకము

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకాయం ప్రకీర్తిప్రదాయం భజే వాయుపుత్రం భజే వాలగాత్రం భజే హం పవిత్రం భజే సూర్యమిత్రం భజే రుద్రరూపం భజే బ్రహ్మతేజం బటంచున్ ప్రభాతంబు సాయంత్రమీనామసంకీర్తనల్ చేసి నీరూపువర్ణించి, నీమీద నే దండకంబొక్కటింజేయ నూహించి, నీమూర్తినిన్ గాంచి, నీసుందరంబెంచి, నీదాసదాసుండనై, రామభక్తుండనై, నిన్ను నే గొల్చెదన్, నీకటాక్షబునన్ జూచితే, వేడుకన్ జేసితే, నా మొరాలించితే, నన్ను రక్షించితే, అంజనాదేవిగర్భాన్వయా! దేవ! నిన్నెంచ నేనెంత వాడన్ దయాశాలివై చూచితే, దాతవై బ్రోచితే, దగ్గరన్ నిలిచితే, తొల్లిసుగ్రీవునకు మంత్రివై, స్వామికార్యబునందుండి, శ్రీరామసౌమిత్రులం జూచి, వారిన్ విచారించి, సర్వేశు పూజించి, యబ్భానుజున్ బంటుగావించి, యవ్వాలినిన్ జంపి, కాకుస్థతిలకుమ్ దయాదృష్టి వీక్షించి, కిష్కింధకేతెంచి, శ్రీరామ కార్యార్థివై, లంకకేతెంచియున్, లంకిణింజంపియున్, లంకనున్ గాల్చియున్, భూమిజన్ జూచి, యానందముప్పొంగ, నాయుంగరంబిచ్చి, యారత్న ముందెచ్చి, శ్రీరాముకున్నిచ్చి, సంతోషనున్‌జేసి, సుగ్రీవునుం అంగదున్ జాంబవంతాది నీలాదులన్‌గూడి, యాసేతువున్ దాటి, వానరుల్ మూకలై, దైత్యులన్ ద్రుంచగా, రావణుండంత కాలాగ్ని రూపోగ్రుడై, కొరి, బ్రహ్మాండమైనట్టి యాశక్తినిన్ వేసి, యా లక్ష్మణున్ మూర్ఛనొందింపగా నప్పుడేపోయి సంజీవనిన్ దెచ్చి, సౌమిత్రికిన్నిచ్చి ప్రాణంబు రక్షింపగా, కుంభకర్ణాది వీరాదితో పోరిడి, చెండాడి, శ్రీరామబాణాగ్ని వారందరిన్ రావణున్ జంపగానంత లోకంబులానందమైయుండనవ్వేళనన్, నవ్విభీషణున్ వేడుకన్ దోడుకన్వచ్చి, పట్టాభిషేకంబుచేయించి, సీతామహాదేవినిన్ దెచ్చి, శ్రీరాముకున్‌ఇచ్చి, అయోధ్యకున్ వచ్చి, పట్టాభిషేకంబు సంరంభమైయున్న నీకన్ననాకెవ్వరున్ గూర్మిలేరంచు మన్నించినన్

రామభక్తి ప్రశస్తంబుగా నిన్ను నీనామసంకీర్తనల్ చేసితే పాపముల్‌బాయునే భయములున్ దీరునే భాగ్యముల్ గల్గునే సకలసామ్రాజ్యముల్ సకలసంపత్తులున్ గల్గునే వానరాకార! యోభక్తమందార! యోపుణ్యసంచార! యోధీర! యోశూర! నీవే సమస్తంబు నీవే ఫలంబుగా వెలసి యాతారకబ్రహ్మ మంత్రబు పఠియించుచున్ స్థిరముగా వజ్రదేహంబునున్ దాల్చి, శ్రీరామ శ్రీరామ యంచున్ మనఃపూతమై యెప్పుడున్ తప్పకన్ తలచు నాజిహ్వయందుండి నీదీర్ఘదేహంబు త్రైలోక్యసంచారివై, రామ నామాంకితధ్యానివై బ్రహ్మవై, బ్రహ్మతేజంబునన్ రౌద్రిణీ జ్వాల కల్లోల హావీర హనూమంత! ఓంకారహ్రీంకారశబ్దంబులన్ భూతప్రేతపిశాచంబులన్, గాలి దయ్యంబులన్, నీదువాలంబునన్ జుట్టి నేలం బడంగొట్టి నీముష్టిఘాతంబులన్ బాహుదండంబులన్ రోమఖండంబులన్ ద్రుంచి, కాలాగ్ని రుద్రుండవై బ్రహ్మప్రభా భాసితంబైన నీదివ్యతేజంబునన్ జూచి, రారనాముద్దునరసింహాయంచున్, దయాదృష్టివీక్షించి, నన్నేలు నాస్వామీ! నమస్తే సదా బ్రహ్మచారీ నమస్తే! వాయుపుత్రా నమస్తే! నమస్తే నమస్తే నమస్తే నమస్తే నమస్తే నమః